MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com



SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్య సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595



HAPPY Independence DAY

# క్రైమ్ మిర్రర్ ®

Voice of Anti Corruption


తెలంగాణ జిల్లాలు

మంగళవారం 18-11-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్


## ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న

# క్రషర్ కంపినీలు

- ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా రాంగ్ రూట్లో వెళ్తూ భయబ్రాంతులకు గురిచేస్తున్న డ్రైవర్లు
- కలెక్టర్ కార్యాలయానికి వెళ్ళే వాహనదారులకు దుమ్ముతో తప్పని తిప్పలు
- నిబంధనలు పాటించని కంపినీలపై వెంటనే చర్యలు తీసుకోవాలని వాహన దారుల డిమాండ్
- నిఘా వ్యవస్థ నిద్రిస్తే.... క్రైమ్ మిర్రర్ కాపు కాస్తుంది.



**మహేశ్వరం ప్రతినిధి( క్రైమ్ మిర్రర్):** రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్ళే ప్రధాన రహదారిలో రోడ్డు పక్కనే క్రషర్ కంపినీలు అడ్డగోలుగా వెలిశాయి.ఎలాంటి నిబంధనలు పాటించకుండా వాహనాలు నడుపుతూ రావిర్యాల నుండి కొంగర కలాన్, కలెక్టర్ కార్యాలయానికి వెళ్ళే వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ప్రతి రోజూ కలెక్టర్ వెళ్ళే సమయానికి ఒక వాటర్ ట్యాంక్ తో నామమాత్రంగా నీళ్లు చల్లి వదిలేస్తున్నారు తరువాత కాంక్రీట్ వాహనాలు పదుల సంఖ్యలో నడుస్తూ ట్రాఫిక్ నిబంధనలను గాలికి వదిలేస్తూ ఇష్టారాజ్యంగా వాహనాలు నడుపుతున్నారు కంపినిలో నుండి కాంక్రీట్ ను బయటకు తీసుకువెళ్లే భారీ వాహనం యు టర్న్ తీసుకునే సమయంలో కనీసం ఇండికేటర్ లైట్ కూడ వేయకుండా వాహనాలను మలుపుతున్నారు. గతంలో కూడ యూ టర్న్ తీసుకునే సమయంలో కొంగర కలాన్ వైపు ద్విచక్రపై వెళ్తున్న ఓ వ్యక్తి వాహనాన్ని డి కొట్టడంతో తీవ్ర గాయాలతో హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఇలా ప్రతి రోజు వాహనదారులు దుమ్ము ధూళితో ఇబ్బందులు పడుతూ ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని వాహనాలు నడుపుతున్నారు.తక్షణమే సంబంధిత అధికారులు క్రషర్ కంపినీలపై తగు చర్యలు తీసుకోవాలని వాహనదారులు,ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

- శివనామస్మరణతో మారుమోగుతున్న ఆలయాలు
- ఆధ్యాత్మికంగా మారిన శివకేశవ ఆలయం



2లో

## మిర్యాలగూడలో 171.5 కోట్లు విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### నియోజకవర్గ సమగ్రాభివృద్ధి మా లక్ష్యం: మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి

## ప్రాచీన యోగ దినచర్య పై అవగాహన సదస్సు

సింగరేణి సి అండ్ ఎండి బలరాం ఆదేశానుసారం కొత్తగూడెం ఏరియా జిఎం షాలేం రాజు ఆధ్వర్యంలో జివిటిసి సహకారంతో రుద్రంపూర్ ఏరియాలోని ఆర్ సి ఓ ఏ క్లబ్ నందు ప్రాచీన యోగ దినచర్య అవగాహన సదస్సు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఏం షాలేం రాజు, కొత్తగూడెం ఏరియా సేవాధ్యక్షురాలు జి మధురవాణి పాల్గొని, ఈ కార్యక్రమమును ఉదేశించి మాట్లాడుతూ... ఉద్యోగులందరూ ఆరోగ్యంగా ఉంటేనే సంస్థలో రక్షణ, ఉత్పత్తి, ఉత్పాదకత బాగుంటుందని, దీనిలో భాగముగా ప్రాచీన యోగ దినచర్యను ఏర్పాటు చేయడమైనది అని పేర్కొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

**నిర్మల్, (క్రైమ్ మిర్రర్):** నిర్మల్ జిల్లా కేంద్రములో సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి దరఖాస్తును పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను అదనపు కలెక్టర్ కు సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం, అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా అదనపు కలెక్టర్, అధికారులు ప్రతిజ్ఞ చేశారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో ఆర్డీవో రత్నకళ్యాణి, జెడ్పీ సీఈవో గోవింద్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బాసర లిఫ్ట్ ఇరిగేషన్ కు మహర్దశ



**నిర్మల్, (క్రైమ్ మిర్రర్): :** నిర్మల్ జిల్లా ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ విన్నపం మేరకు రాష్ట్ర ప్రభుత్వం బాసర లిఫ్ట్ ఇరిగేషన్ పునరుద్ధరణ కోసం అత్యవసర మరమ్మత్తులు చేపట్టాలని ఒక కోటి పదిహేడు లక్షల ఎనభై వేల రూపాయల నిధులను మంజూరు చేసింది. దీనికి సంబందించిన జివోను ప్రభుత్వం ఈ రోజు విడుదల చేసింది. లిఫ్ట్ పునరుద్ధరణ కు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఆయకట్టు రైతుల్లో సంతోషం వ్యక్తం అవుతుంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుకు ఎమ్మెల్యే పటేల్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## లింగాపూర్ లో పలువురిని ప రామర్శించిన జాన్సన్ నాయక్



**కడెం,నవంబర్(క్రైమ్ మిర్రర్):** మండలంలోని లింగాపూర్ లో పలువురు బాధితులను, బాది త కుటుంబాలను సోమవారం బిఆర్ ఎస్ పార్టీ ఖానాపూర్ అసెంబ్లీ నియోజ కవర్గం ఇంచా ర్జీ జాన్సన్ నాయక్ పరామ ర్శించారు. లింగాపూర్ గ్రామా నికి చెందిన కడెం మండల బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయ కుడు మాదాసు నాగేష్, ఇటీవ ల కంటి శస్ర చికిత్స వైద్యం చే యించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తె లుసుకుని, పరామర్శించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూ చించారు. అదే గ్రామానికి చెందిన ఆర్ఎంపి వైద్యుడు లక్క వత్తుల రాజు, కాలు శస్త్ర చికిత్స చేసుకొని, ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా జాన్సన్ నాయక్ వెళ్లి పరామర్శించారు. అదే గ్రామానికి చెందిన దానవేణి బుచ్చన్న, దానివేణి మల్లేష్ ల అమ్మ ఇటీవల కా లంలో మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబ స భ్యులను పరామర్శించి సాను భూతి వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో ముత్తినేని శివయ్య, కుమ్మరి రంజిత్, కమ్మల స్వా మి, కసుల రాజేష్, బొంగు చిన్న వెంకన్న, పెద్దోళ్ల నర్సయ్య పలువురు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మిర్యాలగూడలో 171.5 కోట్లు విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**మిర్యాలగూడ, నవంబర్ 17(క్రైమ్ మిర్రర్):** మిర్యాలగూడ సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర నీటిపారుదల మంత్రి నలమాడ ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. సోమవారం ఆయనతో పాటు ఆర్అండ్‌బీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నల్గొండ ఎంపీ రఘువీర్ రెడ్డి కలిసి 171.5 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. శెట్టిపాలెం.. అవంతిపురం వరకు రూ.74 కోట్లతో నాలుగు లైన్ల రోడ్డు, టీఎఫ్‌యూడిసి నిధులతో రూ.31 కోట్లు విలువైన బీటీ..సీసీ రోడ్లు, కాలువల పనులు, మిర్యాలగూడ..తడకమళ్ల రహదారిని 6 లేన్లుగా విస్తరణ (రూ.15 కోట్లు), పట్టణ సుందరీకరణకు రూ.3 కోట్లు మంజూరు చేశారు. అదనంగా, కేఎన్ఎం డిగ్రీ కళాశాల అదనపు భవనం (రూ.5 కోట్లు), ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం (రూ.2.25 కోట్లు) ప్రారంభించారు. ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. సాగునీటికి ఎక్కడా ఇబ్బంది రానివ్వమని,ఎత్తిపోతల పథకాలు శాతానికి శాతం పూర్తి చేస్తామని,అర్హులందరికీ రేషన్ కార్డులు అందజేస్తామని,రైతుల ధాన్యం 72 గంటల్లో చెల్లింపులు జరుగుతున్నాయని,మెయిన్ కెనాల్ లైనింగ్‌కు రూ.57



కోట్లు, చెక్‌డ్యామ్‌లకు రూ.24 కోట్లు, ఫీడర్ చానళ్లకు రూ.20 కోట్లు మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు. మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ..మిర్యాలగూడలో రూ.250 కోట్ల హ్యామ్ రోడ్లు, జిల్లాలో భారీ స్థాయిలో రోడ్ల నిర్మాణం, హైదరాబాద్%-%విజయవాడ రహదారి విస్తరణకు 10,500 కోట్లు, హైదరాబాద్..చిట్యాల రహదారికి 7,600 కోట్లు కేటాయించనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ తరపున ఆసుపత్రిలో ఏర్పాటు చేయనున్న ఫ్రీజర్ బాక్స్ కోసం రూ.25 లక్షల చెక్కును మంత్రులకు అందజేశారు.

# నిర్మల్ పట్టణంలో ఘనంగా యూనిటీ మార్చ్



**నిర్మల్, (క్రైమ్ మిర్రర్):** నిర్మల్ జిల్లా కేంద్రంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలను పురస్కరించుకొని నిర్మల్ పట్టణంలో సోమవారం సాయంత్రం యూనిటీ మార్చ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడెం నగేష్, నిర్మల్, ముధోల్ శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, పవార్ రామారావు పటేల్ లతో కలిసి పాల్గొన్నారు. ముందుగా పట్టణంలోని బస్టాండ్ సమీపంలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు ర్యాలీ ప్రారంభించారు. అంబేద్కర్ విగ్రహం నుంచి ఎన్టీఆర్ మినీ స్టేడియం వరకు ఈ ర్యాలీ సాగింది. మార్గమధ్యంలోని వివేక్ చౌక్ లో గల స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ర్యాలీ అనంతరం ఎన్టీఆర్ మినీ స్టేడియంలో కార్యక్రమం ఏర్పాటు చేశారు. జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సామూహికంగా జాతీయ గేయాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ మాట్లాడుతూ, ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలను పురస్కరించుకొని యూనిటీ మార్చ్ కార్యక్రమం నిర్వహించుకోవడం సంతోషకరమైన విషయం అని అన్నారు. స్వాతంత్రం కోసం పోరాడిన గొప్ప వ్యక్తి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని వివరించారు. అనేక రాజ్యాలుగా ఉన్న మన దేశాన్ని మొత్తం ఏకం చేశారని వివరించారు. నిజాం రాజ్యాన్ని కూడా హైదరాబాదులో స్వతంత్ర భారతదేశంలో వీలీనం చేసిన గొప్ప వ్యక్తి సర్దార్ పటేల్ అని తెలిపారు. నిర్మల్ శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, స్వాతంత్రం తర్వాత కూడా నిజాం పాలనలో ఉన్న హైదరాబాద్ రాష్ట్రాన్ని భారత దేశంలో కలపడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చొరువ మరువలేనిదని తెలియజేశారు. దేశ ఐక్యత కోసం ప్రతిక్షణం పరితపించిన




మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని చెప్పారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ ను స్ఫూర్తిగా తీసుకొని దేశ ఐక్యతలో ప్రతి ఒక్కరు తోడ్పాటును అందించాలని ఎమ్మెల్యే సూచించారు. ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మాట్లాడుతూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ ఐక్యత స్ఫూర్తిని కొనసాగించాల్సిన బాధ్యత నేటితరం యువతపై ఉందని అన్నారు. ప్రతి ఒక్కరూ దేశ సమైక్యత సమగ్రత కొరకు పాటుపడాలని చెప్పారు. స్వాతంత్రం అనంతరం తన చాతుర్యంతో రాజ్యాలన్నింటినీ ఏకం చేసి, దృఢమైన భారతదేశాన్ని రూపొందించాలని అన్నారు. అంతకుముందు జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ, భారత స్వాతంత్ర సంగ్రామంలో ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ గొప్ప పోరాటం చేశారని అన్నారు. స్వాతంత్రం తొలినాళ్లలో అనేక స్వతంత్ర రాజ్యాలను ఏకం చేసి సంపూర్ణ భారతదేశాన్ని స్థాపన చేశారని కొనియాడారు. భారత తొలి ఉప ప్రధానిగా, తొలి కేంద్ర హెూం శాఖ మంత్రిగా దేశానికి ఎనలేని సేవ చేశారని వివరించారు. దాదాపు 600 వరకు చిన్న, పెద్ద స్వతంత్ర రాజ్యాలను భారతదేశంలో వీలీనం చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రత్నకళ్యాణి, జిల్లా యూత్ ఆఫీసర్ శైలి బెల్లాల్, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు, పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణే సిపిఐ ధ్యేయం

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లె శేఖర్ రెడ్డి



**చౌటుప్పల్.నవంబర్ 17. క్రైమ్ మిర్రర్ :** ప్రజాస్వామ్య పరిరక్షణే సిపిఐ పార్టీ ధ్యేయమని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లె శేఖర్ రెడ్డి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలో సీపీఐ బస్సు జాతా కరపత్రం ఆవిష్కరణ చేసి ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లె శేఖర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజాస్వామ్య పరిరక్షణ ధ్యేయంగా కమ్యూనిస్టు పార్టీ చేసిన త్యాగాలు ,కార్మిక రైతు ఉద్యమాలలో పోరాటాలను ప్రజలకు వివరించేందుకు సామాజిక న్యాయం కోసం పార్టీ నిరంతరం కృషి చేస్తుందని, సీపీఐ వందేళ్ల ప్రచార బస్సు జాత గద్వాల నుండి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం నాయకత్వం వహిస్తూ ప్రారంభమైన ప్రచార బస్సు జాత ఖమ్మంలో ముగుస్తుందని తెలిపారు. సిపిఐ ఆవిర్భవించి వందేళ్ల ఉత్సవాల సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుండి బస్సు జాతర నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ ప్రాంతంలో ఫ్లోరైడ్, మూసి కలుషిత జలాలతో, పరిశ్రమలతో పరిశ్రమల రసాయనాల కాలుష్య ప్రాంతంగా మారడంతో పుట్టిన శిశువు నుండి పెద్దల వరకు అనేక వ్యాధుల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు అనేక గ్రామాలలో ఫ్లోరైడ్ తో జీవచ్ఛవాలుగా బతికి ఉన్న శవాలుగా మారారని అన్నారు. సాగు ,త్రాగు నీరుకై ప్రాజెక్టులు నిర్మించి ఈ ప్రాంతం సస్యశ్యామలం కోసం మూడు దశలుగా సీపీఐ పాదయాత్ర నిర్వహించి అప్పటి ముఖ్యమంత్రికి కనువిప్పు కలిగేలా పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలని ఉద్యమాలు చేపట్టిందని గుర్తు చేశారు. ఈ నెల 19న చౌటుప్పల్ పట్టణానికి విచ్చేస్తున్న బస్సు జాత బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. డిసెంబర్ 26న ఖమ్మం లో జరిగే బహిరంగ సభ ఎంతో అట్టహాసంగా జరగనున్నాయని ఈసభ లో 45 దేశాల ప్రతినిధులు పాల్గొంటారని అన్నారు. భవిష్యత్తులో వామపక్ష ఐక్యత ఎంతో అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, ఉడుత రామలింగం, పిల్లి శంకర్,కొండూరు విప్లవ్, బద్దుల సుధాకర్, టంగుటూరి రాములు,రండి నరసింహ ,నీళ్ల బిక్షపతి, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# గంజాయి మత్తులో యువత





బాలు కత్తుల

**సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 17(క్రైమ్ మిర్రర్):** గల్లీ గల్లీకి గంజాయి పల్లెలకు కూడా పాకిన గంజాయి మత్తు తెలియని మత్తులో గమ్మత్తుగా తుల్లుతు చేస్తున్న పోరగాండ్ల వింత చేష్టల ఎంజాయ్. మత్తుకు అలవాటై వ్యసనంగా మారి జీవితాన్ని సర్వనాశనం చేసుకుంటున్నా యువతి యువకులు. మత్తు బతుకు చిత్తు చిత్తు అన్న సంగతి ఎందుకు మరిచిపోతున్నారో యువతరం. ఏదైతే వద్దు అంటామో దానికె ఆకర్షితులైతున్న నవ సమాజం. ఎటు పోతుందో యువతీ యువకులు ఆలోచన, ఎందుకు పక్కదారి పడుతుందో తెలియని తికమక తెలిసి తెలియని టీనేజి ప్రభావమా,పెరిగిన పరిసరాల ప్రభావమా, కాలేజీలో దోస్తుల ప్రభావమా, యువతనే టార్గెట్ చేస్తూ తన డ్రగ్స్ మాఫియాని అంచలంచలుగా పెంచుకుంటున్న డ్రగ్స్ మాఫియా ప్రభావమా..!! డ్రగ్స్ అంటే తినే ఎగ్స్ అనుకుంటున్నారో లేక చికెన్ లెగ్స్ పీస్ అనుకుంటున్నారో తింటే ఎనర్జీ వస్తుందని అనుకుంటున్నారెమో తెలియదు గాని డ్రగ్స్ లేకుంటే లైఫ్లో కిక్కు లేదు మత్తు లేదు అని ఫీలవుతున్నారో....ఒకప్పుడు ప్రధాన నగరాల్లో మాత్రమే గంజాయి దొరికేది ఇప్పుడు గల్లి గల్లికి దొరుకుతుంది గంజాయి లేకుంటే బతుకులో హాయ్ లేకుండా పోయింది అనుకుంటున్నారేమో గాని హాయ్ కాదు కదా కసాయిలా తయారవుతున్నామనేది మర్చిపోతున్నరు నేటి యువతరం. మత్తు లైఫ్ ఇస్ డెత్ అన్న చీకు చింత లేకుండా ఉన్నారు నేటి నవతరం. డ్రగ్స్ అమ్మేవాడు వాడి బిజినెస్ ని విస్తరించాలనుకుంటాడు ఇంకా సంపాదించాలను కుంటాడు కానీ మన బుద్ధి ఏమైంది ప్రభుత్వాలు కూడా ఉపేక్షించడం లేదు సహించడం లేదు అవగాహన కూడా కల్పిస్తున్నారు తెలియజేస్తున్నారు అయినా తెలిసి తెలిసి గోతిలోకి దుంకడం ఎందుకు జీవితాన్ని కోలిపోవడం ఎందుకు మంచి అలవాటును పది ఇచ్చి కొనుక్కోవాలి అలాగే చెడ్డ అలవాటును పది ఇచ్చానా వదులుకోవాలి అంటారు కానీ చెడుని పది ఇచ్చి కొనుకుంటున్నట్టు ఉంది పరిస్థితి. చెట్టంత మనిషి ప్రయోజకుడు అయ్యి కన్నోలకు చేదోడు వాదోడుగా నిలిచేది పోయి అండ దండగా ఉంటూ నీడనిచ్చేది పోయి కన్నవాళ్ళ కండ్ల ముంగట నాశనం అవుతుంటే బతుకు నడిరోడ్డు మీద దిగజారుతుంటే కన్నీళ్ల శోకసంద్రం పెట్టిస్తున్నారు. యువతి యువకులు రేపటి భవితకు మార్గనిర్దేశకులు స్ఫూర్తిదాతలు కానీ గంజాయి మత్తులో తేలుతూ దృఢంగా ఉన్న శరీర దేహాన్ని అస్థిపంజరంవలే చేసుకుంటున్నారు కండలు తిరిగిన వీరులు లెక్క ఉండవలసిన దేహం లుకలుక చేసుకుంటున్నారు బంగారు భవిష్యత్తును బీటలుబారే విధంగా తయారవుతున్నారు దేశ భవిష్యత్తు యువత చేతుల్లో ఉంది అనే నానుడి కి చెదలు పట్టిస్తున్నారు అలాంటి యువత మారకపోతే గంజాయి అలవాటు మానకపోతే ఉన్న ఒక్క జీవితాన్ని తనకు తానుగా నాశనం చేసుకున్న వాళ్ళం అవుతాం అందుకే యువత మేలుకో.. దేశాన్ని ఏలుకో... ఆదర్శంగా నిలిచిపో....



# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య పరీక్షలు

**చౌటుప్పల్.నవంబర్ 17. క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ మండలం, చిన్న కొండూరు గ్రామంలో లయన్స్ క్లబ్ చౌటుప్పల్ సేవా ఆధ్వర్యంలో ఉచిత బిపి ,షుగర్ వంటి ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవా అధ్యక్షులు తిరందాస్ జగన్నాథ్ తెలిపారు.ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ అధ్యక్షులు తిరందాస్ జగన్నాథ్ మాట్లాడుతూ.. సమతుల్యం లేని ఆహారం తీసుకోవడం వల్ల పని ఒత్తిడి రిత్య ప్రజలు ఆర్థిక ఇబ్బందుల వల్ల ఆరోగ్యాన్ని పట్టించుకోక చాలామంది పేదలు అనారోగ్యాలకు గురవుతున్నారన్నారు. ఇందులో భాగంగా కావున లైన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల సేవ ఆధ్వర్యంలో చౌటుప్పల్ లో ఉచితంగా బిపి, షుగర్, పరీక్షలు నిర్వహిస్తూ ప్రజలందరినీ అనారోగ్య సమస్యల నుండి బయటపడడానికి సూచనలు, సలహాలు ఇస్తున్నామని అన్నారు. అదేవిధంగా చౌటుప్పల్ మున్సిపాలిటీలోని వలిగొండ రోడ్డులో ఉచిత కంటి ఆసుపత్రి ద్వారా ప్రతి ఆదివారం ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ జిల్లా కమిటీ సభ్యులు గోశిక కరుణాకర్, క్లబ్బు కార్యదర్శి ఎం డి అతహర్ పాషా, ఉప్పు ఆంజనేయులు ,బక్క శ్రీనాథ్ చింతల సుదర్శన్ ,చెరుకు రమేష్, చెరుకు అడువయ్య, చెరుకు లక్ష్మమ్మ, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ట్రినిటీ పాఠశాలలో కార్తీకమాస కోటి దీపోత్సవం

**చౌటుప్పల్.నవంబర్ 17. క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని ట్రినిటీ హై స్కూల్ లో కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా కోటి దీపోత్సవ కార్యక్రమంను ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రినిటీ హై స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల, చైర్మన్ కే వి బి కృష్ణారావు లు హాజరై కోటి దీపోత్సవం పూజా నిర్వహించి అనంతరం విద్యార్థుల చేత దీపాలు వెలిగించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మంజుల మాట్లాడుతూ కార్తీక మాసంలో సోమవారం రోజున జ్యోతి వెలిగించడం వలన మనసులో చెడు వదిలి మంచి ఉత్తేజం ఏర్పడుతుందన్నారు. అలాగే విద్యార్థులచే జ్యోతులు వెలిగించడం వలన విద్యార్థుల మనోవికాసం ఉత్తేజితమవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ కృష్ణారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.





## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని పరిశీలించిన ఎంపీడీవో

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సుంకిశాల గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ఎంపీడీవో జలంధర్ రెడ్డి పరిశీలించడం జరిగింది. కేటాయించిన అన్ని ఇళ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేయాలి. నాణ్యతా ప్రమాణాలు, సాంకేతిక నియమావళిని తప్పనిసరిగా అనుసరించాలి. ప్రతి వారము నిర్మాణ పురోగతిపై నివేదికను సమర్పించాలి. ఎటువంటి అవకతవకలు ఉన్నా,తక్షణమే చర్యలుతీసుకోబడును అని అధికారులకు సూచించారు. అనంతరం,జి.జలంధర్ రెడ్డి శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఖలియుగా ప్రత్యక్ష దైవం అయినటువంటి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించారు. దేవాలయ ప్రధాన అర్చకులు జీ. జలేందర్ రెడ్డి ని సాదరంగా స్వాగతించారు, దేవాలయంలో ఎంపీడీవో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.

## ఖమ్మం లో ఘనంగా 58వ గ్రంథాలయ వారోత్సవాలు

**గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా కవి సమ్మేళనంలో కవులకు సన్మానం.**

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** ఖమ్మం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు నాలుగవ రోజు కవి సమ్మేళనం తో పాటు డాక్టర్ బాబు రత్నాకర్ యోగా కార్యక్రమం నిర్వహించారు ఈ కవి సమ్మేళనంలో కవులు ఎలగందుల దేవయ్య షేక్ షఫీ వి పురుషోత్తం విజయరాజు రాజా ప్రతాప్ లెనిన్ శ్రీనివాస్ నామ పురుషోత్తం రాచమల్లు ఉపేందర్ సీనియర్ పాత్రికేయులు శ్రీనివాస్ లు కవి సమ్మేళనంతో అల్లరించారు . ఈ గ్రంథాలయ వారోత్సవాలలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కరుణ కుమారి గ్రంథాలయ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కేవిఎస్ఎల్ ఎన్ రాజు సెక్రటరీ ఇమామ్ గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు జె భాస్కర్ ఎస్ లలిత కుమారి సుమలత విజయ కుమారి నాగలక్ష్మి రవిబాబు భూక్యా బాబు సిహెచ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



# వర్కట్ పల్లి నేలపట్ల గ్రామాల మధ్య బీటీ రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టాలి

**సిపిఎం డిమాండ్**

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వర్కట్ పల్లి నేలపట్ల గ్రామాల మధ్యన బీటీ రోడ్డుకు మరమ్మత్తులు చేసి ఈదుల వాగుపై బ్రిడ్జిని నిర్మించాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు.సోమవారం వర్కట్ పల్లి గ్రామంలో సిపిఎం గ్రామీణ కుటుంబాల సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ నేలపట్ల వర్కట్ పల్లి గ్రామాల మధ్యన బీటీ రోడ్డుకు వెంటనే మరమ్మత్తులు చేపట్టి ఈదుల వాగుపై నూతన బ్రిడ్జిని నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. దశాబ్దాలుగా అనేకమంది ప్రజలు ఇబ్బందులు పడుతున్న పాలకులు మారుతున్నారే తప్ప బ్రిడ్జి నిర్మాణం చేయలేకపోయారని విమర్శించారు, భువనగిరినియోజకవర్గ చివరి గ్రామంగా ఉన్న వర్కట్ పల్లి,మునుగోడు నియోజకవర్గం చివరి గ్రామంగా ఉన్న నేలపట్ల గ్రామాల మధ్యన చిన్నపాటి వర్షాలు కురిసిన ఈదుల వాగులో నీరు ప్రవహించి ప్రయాణికు లతో పాటు వివిధ పరిశ్రమల్లో మరియు వివిధ పనుల కోసం చౌటుప్పల్ కు వెళ్లే వారు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రెండు నియోజకవర్గాలకు చెందిన ఎమ్మెల్యేలు అధికార పార్టీకి చెందినప్పటికీ బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టలేకపోయారని ప్రస్తుత అధికార కాంగ్రెస్ పార్టీ రెండు నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలను కలిగి ఉన్నప్పటికీ సమస్యను పట్టించుకోవడంలేదని ఇప్పటికైనా బ్రిడ్జి నిర్మాణం కోసం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. అనేకమంది పొద్దుటూరు,వరకట్పల్లి, సంగం, గ్రామాలకు చెందిన



నిరుద్యోగులు చౌటుప్పల్ ప్రాంతంలో ఉన్న వివిధ పరిశ్రమల్లో పనులు చేస్తున్నారని ఏ రాత్రి వర్షం వచ్చి ఈదుల వాగు నిండుతుందో తెలియని పరిస్థితి ఉందన్నారు ఇటీవల కాలంలో ఈ వాగులో కారులో ఏడు మంది చిక్కుకుపోయారని స్థానికుల సహకారంతో తమ ప్రాణాలు కాపాడుకున్నారని తెలిపారు ప్రభుత్వం ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా వెంటనే బ్రిడ్జి నిర్మాణం కోసం తగిన నిధులు కేటాయించి బ్రిడ్జిని నిర్మించాలని,అదేవిధంగా పొద్దుటూరు, వర్కట్ పల్లి గ్రామాల మధ్యన అధ్వానంగా మారిన రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు,సిపిఎం వర్కట్పల్లి గ్రామ శాఖ కార్యదర్శి గూడూరు బుచ్చిరెడ్డి,నాయకులు మెట్టు రవీందర్ రెడ్డి,చేగురి నరసింహ, రోండి మల్లేష్,మాడుగుల వెంకటేశం,లక్ష్మయ్య, కృష్ణవేణి, కేసాని రాములు,తదితరులు పాల్గొన్నారు

# గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి ఉరి వేస్తున్న మోడీ ప్రభుత్వం

**అదే బాటలో ప్రయాణం చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం**

**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా**

**భువనగిరి, నవంబర్ 17(క్రైమ్ మిర్రర్):** కేవైసీ డిజిటలైజేషన్ పేరుతో 27 లక్షల మంది ఉపాధి హామీ కూలీలను తొలగించడం మంటే కేంద్రంలోని మోడీ ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి తూట్లు పొడవటమే కాకుండా ఉరియడమేనని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరుతో చట్టానికి తూట్లు పొడిచి దరఖాస్తు చేసుకున్న ఏ ఒక్కరికి కూడా నూతన జాబు కాడు ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వ విధానాన్నే అమలు చేస్తుందని విమర్శించారు. సోమవారం భువనగిరి మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలో ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని నిర్వహించినారు ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని మోడీ ప్రభుత్వం ఉత్తివేయాలని కుట్రలో భాగంగా ఉపాధి హామీ మౌలిక చట్టానికే కొర్రీలు పెడుతూ కూలీలకు 100 పని పెట్టే బాధ్యతనుండి తప్పుకోవాలని చూస్తున్నదని అన్నారు. అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి నేషనల్ మొబైల్ మోనిటర్ రింగ్ సిస్టం తీసుకొచ్చి ఆధార్ కార్డు, ఉపాధి జాబ్ కార్డు, మండల కేంద్రంలో బ్యాంకు ఎకౌంటు లింకు పేరుతో పేర్లు సరిగా లేవని ఇప్పటికే లక్షల జాబు కార్డులను తొలగించిందని అన్నారు. ఒకపక్క గ్రామీణ ప్రాంతాలలో బ్యాంకులను క్లబ్ పేరుతో మూసివేశారని మరోపక్క ఆధార్ కార్డులు కూడా చాలామందికి జనరేట్ కాలేదని వచ్చిన కార్డులలో పేర్లు తప్పులు సరి చేసుకోవడానికి ఆధార్ సెంటర్లు అందుబాటులో లేకపోవడం వంటి వాటి గురించి ప్రభుత్వం మాట్లాడ కుండ అనుసంధానం చేస్తే ఎట్లా అని ప్రశ్నించారు. పని ప్రదేశంలో రెండుసార్లు ఫోటోలు ఉదయం సాయంత్రం ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని నిబంధన తెచ్చింది కానీ ఆచరణలో అటవీ ప్రాంతాలు, మారుమూల గ్రామాలు ఇంటర్నెట్ సౌకర్యమే లేదని ఉపాధి సిబ్బందికి కంప్యూటర్ నెట్ సౌకర్యం వంటి కనీస సౌకర్యాలు కూడా అందుబాటులో లేవని ఫలితంగా పనికి వచ్చినా కూలీలను ఆన్లైన్లో అప్లోడ్ చేయకపోవడం వలన కూలీలు పనికి రావడం లేదని అబద్ధపు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. చేసిన పనికి వారం రోజుల్లో వేతనాలు చెల్లించాలని చట్టం చెప్తుంటే సంవత్సరాల తరబడి వేతనాలను కేంద్ర ప్రభుత్వం పెండింగ్లో పెట్టిందని అన్నారు. ఉపాధి హామీ పనికి పోతే కూలీ సరిగా పడదని, వారం వారం డబ్బులు రావు అనే ఒక అభద్రత భావం ప్రజల్లో పెరిగిందని చెప్పారు. ఇలాంటి విధానాలతో ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేయాలనే కుట్రలు చేస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా నూతనంగా దరఖాస్తు చేసుకున్న వారికి, ఒకే కుటుంబంలో ఉమ్మడి జాబ్ కార్డులు ఉన్నవారు వేరువేరుగా మార్చాలని దరఖాస్తు పెట్టుకుంటే వాటిని అధికారులు తీసుకోకుండా రాష్ట్ర ప్రభుత్వము ఇందిరమ్మ ఆత్మీయ పరోస తీసుకొచ్చింది కాబట్టి నూతన జాబు కార్డులను ఇవ్వమని గ్రామాలలో చెబుతున్నారని ఒక అనాజిపురం గ్రామంలోనే రెండు వందల మందికి పైగా వ్యవసాయ కూలీలు నూతన జాబు కార్డుల కోసం ఎదురుచూస్తున్నారని వారందరికీ తక్షణమే జాబ్ కార్డులు ఇవ్వాలని నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు ఏదునూరి మల్లేష్ , సిపిఎం సీనియర్ నాయకులు గునుగుంట్ల శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు అబ్దుల్లాపురం వెంకటేష్ , శాఖ కార్యదర్శి ఏదునూరి వెంకటేష్ , నాయకులు బొల్లెపల్లి స్వామి, పిట్టల వెంకటేష్, గంగాదరి బాన్ ప్రకాష్ , యండి. రఫీక్ తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు వెన్నుదన్నుగా సహకార సంఘాలు

**తుర్కయంజాల్, నవంబర్ 17:** రైతులు ఆర్థికంగా స్థిరపడటానికి సహకార సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని టీజీ క్యాబ్ వైస్ చైర్మన్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య అన్నారు. అఖిల భారత సహకార సంఘాల వారోత్సవాల్లో భాగంగా తుర్కయంజాల్ రైతు సేవా సహకార సంఘం కార్యాలయంలో జెండాను ఎగురవేశారు. సహకార జెండాను ఎగురవేసి గేయాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ సహకార సంఘాల బలోపేతానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. మెరుగైన సమాజ నిర్మాణంలో సహకార సంస్థలు విశేష సేవలందిస్తున్నాయన్నారు. గ్రామీణ ప్రాంతాల రైతులకు సహకార సంఘాలు వెన్నుదన్నుగా నిలుస్తున్నట్లు చెప్పారు. పర్యావరణ వ్యవస్థను మెరుగుపరచడంలో సహకార రంగం పాత్ర వెలలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పర్సన్ ఇన్‌చార్జ్ కమిటీ సభ్యులు కొత్త రాంరెడ్డి, సామ సంజీవరెడ్డి, వంగేటి లక్ష్మారెడ్డి, చాపల యాదగిరి, శీలం లక్ష్మమ్మ, జక్క కృష్ణారెడ్డి, సామ సత్యనారాయణరెడ్డి, బ్యాంకు సీఈవో వై.రాందాస్, సంఘం ఖాతాదారులు పాల్గొన్నారు.



## రైస్ మిల్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన



ఎమ్మెల్యే వేముల వీరేశం

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని ఉరుమడ్ల రోడ్డులో జిల్లా నాయకులు పాటి నర్సిరెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన సాంబశివ రైస్ ఇండస్ట్రీ ని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు. పారిశ్రామిక రంగం అభివృద్ధి చెందితే ఉద్యోగ అవకాశాలు, పరిసర ప్రాంత అభివృద్ధి జరుగుతుందని ఈ సందర్భంగా పాటి నర్సిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంచర్ల కృష్ణారెడ్డి,మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, నాయకులు పందిరి శ్రీనివాస్,నర్రా మోహన్ రెడ్డి,వనమా వెంకటేశ్వర్లు,జడల చిన్న మల్లయ్య,తెరటిపల్లి హనుమంతు, జిట్టా నగేష్,ఏర్పుల పరమేష్, పొన్నం లక్ష్మయ్య, పాటి నాని తదితరులు పాల్గొన్నారు.

## నేడు జరిగే పాదయాత్రని విజయవంతం చేయండి

నాయి బ్రాహ్మణ జన జాగృతి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శికిలమెట్ల ప్రభాకర్

**సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 17(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో నాయిబ్రాహ్మణ జన జాగృతి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శికిలమెట్ల ప్రభాకర్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ... నాయి బ్రాహ్మణ డిమాండ్ల సాధనకై నాయి బ్రాహ్మణ జన జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పునంతల బాలకృష్ణ ఆధ్వర్యంలో. మంగళవారం ఉదయం 10 గంటలకు హైదరాబాద్ ఎల్బీనగర్ చౌరస్తాలో శ్రీకాంతాచారి విగ్రహం నుండి పెద్ద ఎత్తున ట్యాంక్ బండ్ దగ్గర భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగే పాదయాత్రలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నాయి బ్రాహ్మణులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నాయి బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిష్కారం కొరకై పాదయాత్ర నిర్వహిస్తున్నామన్నారు. ముఖ్యంగా క్షౌర వృత్తిలోని కార్పొరేట్ శక్తులు ప్రవేశించి మా బ్రతుకుతెరువుపై దెబ్బతీస్తుందన్నారు. ప్రభుత్వం క్షౌరశాలల ఏర్పాటుకు 5 లక్షల నుండి 10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేసే నామినేటెడ్ పదవుల్లో బీసీ వర్గాల్లో అత్యంత వెనుకబడిన నాయి బ్రాహ్మణులకు అధిక ప్రాధాన్యమిచ్చి సామాజిక న్యాయం పాటించాలన్నారు. మన నాయి బ్రాహ్మణులు రాజకీయంగా, విద్య, ఉపాధి రంగాల్లో మన జాతిని చైతన్యపరిచేందుకు నాయి బ్రాహ్మణ జన జాగృతి యుద్ధానికి సిద్ధమై మన సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు నిర్వహించే ఇట్టి పాదయాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శికిలమెట్ల శ్రీనివాస్, దోమలపల్లి కిరణ్ కుమార్, ఎస్.స్వామి, శికిలమెట్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## స్నేహితుని కుటుంబానికి చేయూత

ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో 3లక్షల 50వేల రూపాయలు అందజేత



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం ఏపూర్ గ్రామానికి చెందిన తాటి నరేష్ 2012సం.లో మరణించడం జరిగింది.ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో 3లక్షల 50వేల రూపాయలను నరేష్ భార్య సరిత,కూతురు మహాలక్ష్మి లకు కుటుంబ సభ్యుల సమక్షంలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఫ్రెండ్స్ యూత్ సభ్యులు గ్రామ ఉపసర్పంచ్ సురిగి లింగస్వామి మాట్లాడుతూ నరేష్ కుటుంబానికి అండగా ఉంటామని మా తోటి సభ్యుడు మా మధ్యలో లేకపోవడం బాధాకరమని వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని బరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో తాటి సురేష్,,పంతంగి గణేష్,మన్నె లింగస్వామి,మాజీ వార్డు మెంబర్ సురిగి లింగస్వామి,సురిగి మహేష్, బండ మహేష్, మునుకుట్ల శ్రీను,సురిగి జంగయ్య,సురిగి అశోక్, సురిగి లింగస్వామి, గోపగోని లింగస్వామి, ఎల్లంకి నరేష్ పాలెం జంగయ్య, దోనూరి సుధాకర్ రెడ్డి, సురిగి లింగస్వామి పాల్గొనడం జరిగింది.

## చౌటుప్పల్ చెరువును పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

**చౌటుప్పల్.నవంబర్ 17. క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని ఊర చెరువును, డ్రైనేజీ పూడికతీత పనులను సోమవారం మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకట్రామిరెడ్డి క్షేత్రస్థాయి అభివృద్ధి పనుల్లో భాగంగా పరిశీలించారు. లోతట్టు ప్రాంత ఇండ్లను,గాంధీ పార్క్ నాలా రిపేరు పనులను పరిశీలించి నాలా పూడికతీత పనులను వేగవంతంగా, పరిశుభ్రంగా చేసి ప్రజా వినియోగంలో తేవాలని సానిటరీ ఇన్స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్ ను,సంబంధిత సిబ్బందిని ఆయన ఆదేశించారు. అలాగే ఊర చెరువు ప్రస్తుత నీటిమట్టం పరిశీలించి చెరువు నీటి పరిరక్షణకై తగు చర్యలు తీసుకోవాల్సిందిగా వర్క్ ఇన్స్పెక్టర్కు ఆదేశాలు జారీ చేశారు.



## ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కుంభం

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సుంకిశాల గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి 28 వ బ్రహ్మోత్సవాలు సందర్భంగా డాక్టర్ పైళ్ళ మల్లారెడ్డి సాధన యు ఎస్ ఏ వారి ఆధ్వర్యంలో, సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు శ్రీవెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా యాదగిరిగుట్ట ప్రధాన అర్చకులు కారంపొడి నరసింహ చార్యులు అర్చకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి ఆశీర్వాదాలు పొందారు,పైళ్ల మల్లారెడ్డి కుటుంబ సభ్యులు, అన్నప్రసాద కార్యక్రమం పైళ్ళసంజీవరెడ్డి, మనోరమ్మ,కుటుంబ సభ్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర స్వామి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు అర్చకులు గ్రామ ప్రజలు మహిళలు మండల నాయకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.





# కేసులు-దాడులు కాదు గ్రామీణ ఆరోగ్య వ్యవస్థను గుర్తించండి

- కరోనాకాలం నుంచి ఇప్పటివరకు గ్రామీణ ప్రజల బాటలో నడుస్తున్న ఆర్.ఎం.పి లు-పి.ఎం.పీ లు.
- వందల కుటుంబాలను రోడ్డుమీదకు ఈడ్చుతున్న అధికారుల దాడులు.
- తెలంగాణ కమ్యూనిటీ పారామెడిక్ ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఉక్కుల అశోక్.



**నల్గొండ-రంగా రెడ్డి , నవంబర్ 17(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ ఆరోగ్య వ్యవస్థ ప్రస్తుతం ఒక విచిత్రమైన పరిస్థిలో ఉందని,ఒక వైపు ు ప్రభుత్వ ఆసుపత్రుల్లో నిర్లక్ష్య వైద్యం, మందుల కొరత, సిబ్బంది కొరతతో కొట్టుమిట్టాడుతుండగా మరో వైపు ు గ్రామీణ ప్రాంతాల్లో దశాబ్దాలుగా ప్రజలకు దగ్గరగా ఉండి ప్రాథమిక చికిత్స అందిస్తున్న ఆర్ఎంపి-పిఎంపీలపై అకస్మాత్తుగా కేసులు, దాడులు జరుగుతుండటం ప్రజల్లో ఆగ్రహం కలిగిస్తోందనీ. ఏదో ఒక సంఘటనను చూపించి, మొత్తం వ్యవస్థను నిందించడం న్యాయమా అని తెలంగాణ కమ్యూనిటీ పారామెడిక్ ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఉక్కుల అశోక్ మండిపడ్డారు. జగద్గిరిగుట్ట ధన్వంతరి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ధన్వంతరి జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ కమ్యూనిటీ పారామెడిక్ వైద్యుల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఉక్కుల అశోక్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్ఎంపి పి.ఎం.పి ల వ్యవస్థను రూపుమాపాలని లక్ష్యంతో సాగుతున్న దాడులు వెంటనే ఆపివేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల 17 మంది పిల్లలకు ఇంజక్షన్ వికటించిన ఘటన ప్రభుత్వం ఆసుపత్రుల్లో 'వాస్తవ చిత్రం కాదా అని, నాగార్జునసాగర్ ప్రభుత్వాసుపత్రిలో ఇటీవల జరిగిన ఘటన రాష్ట్రాన్ని కుదిపేసిందనీ. జ్వరంతో వచ్చిన చిన్నారులకు సిస్టమాటిక్ చెకప్ లేకుండానే ఇచ్చిన ఇంజెక్షన్లు అరగంటకే తీవ్ర ప్రతికూల ప్రభావం చూపాయి.వాంతులు, విరోచనాలు అధిక జ్వరం, కొందరికి ఆక్సిజన్ స్థాయిలు పడిపోవడం కండరాలు బిగుసుకుపోవడయిఇలా ఒకేసారి 17 మంది చిన్నారులు ప్రాణాపాయానికి చేరుకున్నారనీ, రంగారెడ్డి జిల్లా మంచాల మండలంలో రొటీన్ చెకప్' 7 నెలల గర్భిణి పంతంగి మానసను ' పేరుతో ఆరోగ్య కేంద్రం తీసుకెళ్లిన కుటుంబ సభ్యులకు ఎదురైన పరిస్థితి అర్హత ఉన్న వైద్యుల వల్లే కదా జరిగిందని ప్రజలు తిరగ బడ్డారనీ గుర్తుచేశారు. కరోనాకాలంలో ప్రభుత్వ యంత్రాంగం మూగబోయినప్పుడు%ౌ% గ్రామీణ వైద్యులే ప్రజలతో ఉన్నారనీ, 2020-2022 కరోనా మహమ్మారి కాలాన్ని మర్చిపోవడం ప్రజలకు అసాధ్యమని,ఆ రోజుల్లో ప్రభుత్వ ఆసుపత్రులు నిండిపోయాయి,డాక్టర్లు చాలావరకు అందుబాటులో ఉండలేదు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఫీజులు ఆకాశమంత ఎత్తుకెళ్లాయి.పల్లెల్లోకి ప్రభుత్వ ఆరోగ్య సిబ్బంది చేరే అవకాశం చాలా తక్కువ,ఆ సమయంలో ఆర్ఎంపి-పీఎంపీ లే పల్లెలలో ప్రజల బాటలో నడిచారు. కరోనా కాలంలో ఆర్ఎంపి-పిఎంపీలు చేసిన సేవలు గ్రామాల్లో ప్రతి ఇంటికి వెళ్లి జ్వరం ఉన్న వారిని గుర్తించారు.ఔషధాలు అందించారు.ఆక్సిజన్ లెవల్స్ చెక్ చేశారు.వెంటిలేషన్ అవసరమైన వారిని సమయానికి పంపించారు.రాత్రి, పగలు ఏ సమయమైనా అందుబాటులో నిలిచారు. ప్రజలు భయంతో వణికిన సమయంలో మానసిక ధైర్యం ఇచ్చారు.గర్భిణులు, వృద్ధులకు అవసరమైన సపోర్ట్ అందించారు. అది వైద్యం మాత్రమే కాదు అది సేవ అది మనిషితనం%ౌ% అది బాధ్యత.ఇప్పుడు ఆ సేవలను మర్చిపోయి ు కేసులు పెట్టడం న్యాయమా? ఇటీవలి జరిగిన కొన్ని సంఘటనలను కారణంగా చూపిస్తూ ఒకేసారి ఆర్ఎంపి-పిఎంపీలపై దాడులు, కేసులు, దౌర్జన్య చర్యలు కొనసాగించడంపై గ్రామీణ ప్రజలే అసహనం వ్యక్తం చేస్తున్నారు."డాక్టర్ అందుబాటులో లేకపోతే మా పిల్లలకు ప్రాథమిక చికిత్స ఎవరిని అడగాలి?""గ్రామంలో ఒక రాత్రి అత్యవసరం వస్తే ఎవరిని పిలవాలి?""వైద్యం అందించే వారు లేని సమయంలో%ౌ% ఇళ్లకే వచ్చి సేవ చేసిన వారిని ఇప్పుడు నేరస్తులుగా ఎందుకు చూపిస్తున్నారు? అని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామీణ ఆరోగ్య వ్యవస్థకు ఆర్ఎంపి%-%పీఎంపీ లు వెన్నెముక గా ఉన్నారని అన్నారు.ఒక పల్లెలో 300%-%400 కుటుంబాలు ఉంటే%ౌ% అక్కడ ప్రభుత్వ వైద్యుడు నెలలో 3%-%4సార్లు మాత్రమే కనిపించే పరిస్థితి.కానీ ఆర్ఎంపి%-%పీఎంపీ?ఎప్పుడైనా అందుబాటులో ఫోన్ చేస్తే వెంటనే వచ్చే వారు.ప్రాథమిక చికిత్సలో అనుభవం ఉన్న వారు.ప్రజల ఆరోగ్య పరిస్థితులను బాగా తెలిసిన వారు.ఈ స్థాయిలో గ్రామానికి దగ్గరగా ఉన్న వైద్య సేవ ఎవరు అందిస్తున్నారనీ ప్రశ్నించారు.గ్రామీణ ఆరోగ్య వ్యవస్థ 60% భారం ఆర్ఎంపి%-%పిఎంపీలే మోస్తున్నారనీ వారిపై దాడులు వందల కుటుంబాలను రోడ్డుపైకి ఈడుస్తున్నాయనీ ,వారి పిల్లల చదువులు, లోన్లు, జీవనాధారం పూర్తిగా ప్రమాదంలో పడుతుందనీ ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు,ప్రజా ప్రతినిధులు స్పందించి తక్షణమే శిక్షణా కార్యక్రమాలు ప్రారంభించి వారిని ఆరోగ్య వ్యవస్థలో భాగం చేయాలనీ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బి నవీన్ కుమార్, ధన్వంతరి సంఘం అధ్యక్షుడు వంగూరి విష్ణు, గోవర్ధన్, నాగభూషణం, ధన్వంతరి సంఘం నాయకులు , సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# పార్టీలకు అతీతంగా మా గ్రామ అభివృద్ధికి కృషి చేస్తాం

- లింగంపల్లి గ్రామ యువకుడు కే.రాఘవేందర్.



**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** పార్టీలకతీతంగా మా గ్రామ అభివృద్ధి కోసం అందరం కృషి చేస్తామని లింగంపల్లి గ్రామ యువకుడు కే.రాఘవేందర్ అన్నారు.సోమవారం నవాబ్ పేట్ మండలంలోని లింగంపల్లి గ్రామానికి చెందిన కే.రాఘవేందర్ సొంత నిధులతో రూ. 10వేలతో వీధిదీపాలను కొనుగోలు చేసి గ్రామ పంచాయతీ కార్యదర్శికి అందజేశారు.ఈ సందర్బంగా కే. రాఘవేందర్ మాట్లాడుతూ గ్రామంలో చాల రోజులుగా వీధి దీపాలు లేక గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకొని నా గ్రామ అభివృద్ధి కోసం నాకు తోచిన సహాయం చేయాలని ఉద్దేశంతో వీధిలైట్లను కొనుగోలు చేసి పంచాయతీ కార్యదర్శి అందజేయడం జరిగిందని చెప్పారు.గతంలో కూడా గ్రామంలో సీసీ కెమెరాల లు సొంత నిధులతో ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. భవిష్యత్తులో కూడా గ్రామాభివృద్ధికి అన్ని విధాల అండగా ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు భీమయ్య, పాండు, యాదగిరి, చందు, గోపి, శివ, ప్రశాంత్, మహిపాల్, తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

**చౌటుప్పల్.నవంబర్ 17. క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని సోమవారం మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రాంరెడ్డి పరిశీలించారు. మొత్తం 300 కు గాను వివిధ నిర్మాణ దశల్లో ,రూప్ లెవెల్100 ఇండ్లు, లెంటల్ లెవల్లో 160 ఇండ్లు,నిర్మాణం పూర్తయిన ఇండ్లు మూడింటిలో రెండింటిని ఆవుల మమత, శ్యామల అన్నపూర్ణ, బక్క సత్తమ్మ ఇండ్ల నిర్మాణాలను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ రామ్ నారాయణమూర్తి, బిల్ కలెక్టర్ భాస్కర్, సానిటరీ ఇన్స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్, పర్యావరణ ఇంజనీర్ రేణు కుమార్, వర్క్ ఇన్స్పెక్టర్ సునీల్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి కల్వకుర్తి పట్టణంలో సోమవారం పలు అభివృద్ధి, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా పట్టణంలోని పూరతన చరిత్ర కలిగిన గచ్చుబావి ని సందర్శించి సేవ్ గచ్చుబావి కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పూజ కార్యక్రమాలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గచ్చు బావి అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేసి అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని చెప్పారు. సేవ్ గచ్చుబావి యువత చేపట్టిన కార్యక్రమం ఎంతో అభినందనీయమన్నారు. యువత ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి ఆదర్శంగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో సేవ్ గచ్చుబావి యువత, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, శివ భక్తులు, తదితరులు పాల్గొన్నారు

# కొత్త బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** కల్వకుర్తి ఆర్టిసి డిపో కు చెందిన కొత్త బస్సులను సోమవారం ఎమ్మెల్యే నర్సిరెడ్డి నారాయణరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. కల్వకుర్తి ఆర్టీసీ డిపో నుంచి మహబూబ్నగర్ - శ్రీశైలం, కల్వకుర్తి - గచ్చిబౌలి కి నూతనంగా ఏర్పాటు చేసిన కొత్త రూట్లో బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో రోడ్డు ఉన్న ప్రతి గ్రామానికి బస్సులు నడపాలని సూచించారు. మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం కల్వకుర్తి ప్రాంత ప్రజలకు శ్రీశైలం దేవస్థానానికి, సాఫ్ట్వేర్ ఉద్యోగులకు గచ్చిబౌలి వెళ్ళడానికి సౌకర్యం కోసం కొత్త రూట్ బస్సులు నడపడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎం సంతోష్ కుమార్, డిపో మేనేజర్ సుభాషిని, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధికారులు, కార్మికులు, ఆర్టీసీ సిబ్బంది, ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం గ్రానైట్ ట్రేడర్స్ అండ్ మార్కర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

- అసోసియేషన్ అధ్య క్షులుగా నునావత్ కిషన్
- సెక్రటరీగా షేక్ జానీ



**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి) నవంబర్ 17:** ఖమ్మం గ్రానైట్ ట్రేడర్స్ అండ్ మార్కర్ ఖమ్మం గ్రానైట్ ట్రేడర్స్ అండ్ మార్కర్ అసోసియేషన్ సంఘం వారి ఆధ్వర్యంలో 5వ కార్తీక మాస వనసమారాధన మహోత్సవం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సంఘము యొక్క నూతన పాలక వర్గాన్ని సంఘం గౌరవ సలహాదారులు అదాలత్ నరేంద్ మరియు వేంపటి వెంకటేశ్వర్లు సంఘం గౌరవ అధ్యక్షుడు వెంపటి ఉపేందర్ ఆధ్వర్యంలోనూతన పాలకవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది నూతన పాలక వర్గం సభ్యులు అధ్యక్షుడు నూనావత్ కిషన్ సెక్రటరీ షేక్ జానీ ఉపాధ్యక్షులు షేక్ పాషా ఉపాధ్యక్షులు (1) కత్రం శేషగిరి కోశాధికారి ఆకుల సైదులు కోశాధికారి (1) ఎం రామ్మూర్తి జెయింట్ సెక్రటరీ ఎన్ నరసింహారావు జాయింట్ సెక్రటరీ (2) ఎం హనుమంతరావు ఈసీ మెంబర్స్ గా వి శ్రీను, డి దిలీప్ ,ఏ శ్రీకాంత్ ,ఎల్ కె వెంకటేష్ ,కె రమేష్ ,జి అంజి ,ఫయాజ్ ఖాన్ అలీమ్ ఈ సందర్భంగా సంఘము ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం నిర్వహించిన తదుపరి భోజన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ తనపై ఉంచిన బాధ్యతను సక్రమంగా సభ్యులకు ఉపయోగపడే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తానని అసోసియేషన్ అభివృద్ధి కి తోడ్పడుతానని అన్నారు సంఘం కార్యదర్శి మాట్లాడుతూ అసోసియేషన్ సభ్యులకు అభివృద్ధికి తోడ్పడుతానని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# భీమలింగం శివయ్య కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సంగెం గ్రామంలో భీమలింగం శివయ్య కళ్యాణం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కళ్యాణ మహోత్సవంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని శివయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భీమలింగం శివయ్య చాలా మహిమగల దేవుడని ఆయన అన్నారు.అంతేకాకుండా ఆలయ కమిటీ సభ్యులు ఇంత పెద్ద ఎత్తున కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషమని,ఇక్కడికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం చెప్పుకోదగ్గ విషయమని ఆయన అన్నారు.భక్తులకు అన్ని వసతులు ఏర్పాటు చేసిన ఆలయ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శివయ్యను దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ భీమా నాయక్ మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజు మాజీ వైస్ ఎంపీపీ బాతరాజు ఉమా బాల నరసింహ నాయకులు పల్సం సతీష్ గౌడ్ బద్దం సంజీవరెడ్డి మాజీ సర్పంచ్ కాసుల కృష్ణ బిఆర్ఎస్ జిల్లా నాయకులు వరికుప్పల మల్లేష్ భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారంగా అందించాలి

- ఇందిరా క్రాంతి ఏపీఎం శ్రీనివాస్ రెడ్డి



**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం నాణ్యమైన రుచికరమైన భోజనము అందించాలని కుల్కచర్ల ఇందిరా క్రాంతి ఎపిఎం శ్రీనివాస్ రెడ్డి సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం చల్లాపూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు.మధ్యాహ్నన భోజనాన్ని పరిశీలించారు.మెనూ ప్రకారం విద్యార్థులకి పెట్టే భోజనం వంట చేయడం జరిగిందా లేదా అని పరిశీలించారు. వంట కి ఉపయోగించే వంట సామగ్రిని ఏపిఎం పరిశీలించారు. ప్రతి రోజు మెను ప్రకారం రుచికరమైన భోజనం పెడుతున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా. స్టోర్ రూమ్ ని పరిశీలించి బియ్యం నాణ్యతను పరిశీలించారు. తాజా కూరగాయలతో విద్యార్థులకు భోజనం పెట్టాలని ఆదేశించారు. పాఠశాలలో మొత్తం విద్యార్థుల సంఖ్య ఎంత అని, అందులో ఈరోజు ఎంతమంది విద్యార్థులు హాజరు అయినారని తెలుసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుప్పలి ఆనంద్ కుమార్, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, దస్తయ్య, స్కావేంజర్ బాలయ్య, లక్ష్మి,సత్యమ్మ విద్యార్థి విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# పారిశుధ్య పనులు పరిశీలించిన కమిషనర్ బి.శరత్చంద్ర



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** జాగీరు బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చేపడుతున్న పారిశుధ్య పనులను కమిషనర్ బి.శరత్చంద్ర పరిశీలించారు. సోమవారం 11వ డివిజన్లోని దర్గాఖలీజ్ఖాన్, 17వ డివిజన్లోని వెంకటేశ్వర కాలనీలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ క్లీనింగ్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సలహాలు, సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జి.వెంకటరెడ్డి, శానిటరీ జవాన్లు, సిబ్బంది పాల్గొన్నారు.



# మాకు ప్రభుత్వం ఇల్లు మంజూరు చేయండి..

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** మునుగోడు మండలములోని జమస్తాన్ పల్లి గ్రామానికి చెందిన అందుగుల సువర్ణ భర్త సహదేవులు నిరుపేద కుటుంబం..ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్లు మొదటి విడతలో రావడం జరిగింది..ఇల్లు రావడంతో నివాసం వుంటున్న రేకుల ఇళ్లు తీసివేయగ,,పాత బిస్మెంట్ మీద ఇల్లు నిర్మాణం చేయడం జరుగుతుంది అని సంబంధిత అధికారులు ఇల్లు క్యాన్సెల్ చేయడం జరిగింది బాధితులు వాపోతున్నారు...నిరుపేదలమయిన మాకు ఇందిరమ్మ ఇళ్లు ఇప్పించాలని ప్రభుత్వాని కోరుతున్నారు..

# నియోజకవర్గ మహిళలకు ఆర్థిక భరోసా

- వారి కుటుంబాల ఆర్థికాభివృద్ధికి దారి చూపిన సుంకిరెడ్డి రాఘువేందర్ రెడ్డి
- ప్రముఖ ఎలక్ట్రానిక్ కంపెనీలో 71 మంది మహిళలకు ఉద్యోగాలు

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** కల్వకుర్తి నియోజకవర్గం ప్రజల ఆర్థిక అభివృద్ధికి వారి కుటుంబాలలో సుఖసంతోషాలు నింపిన వ్యక్తి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సిఓఓ సోంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అని నియోజకవర్గ ప్రజలు కొనియాడారు. సుంకిరెడ్డి సహకారంతో కల్వకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటికే దాదాపు 300 మంది వరకు మహిళలకు ఉద్యోగావకాశాలు కల్పించి వారిని ఆర్థికంగా ముందుకు సాగేలా కృషి చేస్తున్నారు. ఇటీవల జరిగిన ఇంటర్వ్యూల ప్రక్రియ ద్వారా సోమవారం మరో 71మంది మహిళలు ఉద్యోగాలలో చేరారు. ఈరోజు తుక్కుగూడలోని ప్రముఖ ఎలక్ట్రానిక్స్ కంపెనీలో మహిళలు ఉద్యోగాల్లో చేరుతున్న సందర్భంగా ఐక్యత ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు సుంకిరెడ్డి కృష్ణారెడ్డి సోమవారం కంపెనీని సందర్శించారు. ఈ సందర్భంగా ఉద్యోగ అవకాశాలు పొందిన మహిళకు తన అభినందలు తెలియజేస్తున్నానని, మహిళలు ఉద్యోగాలు చేయడం వలన కుటుంబ ఆర్థిక స్థితి మెరుగై, పిల్లల చదువు, వైద్య, గృహ అవసరాలపై భారం తగ్గుతుందన్నారు. ఆత్మవిశ్వాసం పెరిగి, కుటుంబ పరిస్థితులను నిర్ణయించడంలో మహిళలు కీలకపాత్ర పోషించగలుగుతున్నారని చెప్పారు. ఇంతమంది మహిళలు ఉద్యోగాల్లో చేరి వారి కుటుంబాలకు చేయుతగా నిలుస్తున్నందుకు సంతోషంగా ఉందని, ఇలాంటి కార్యక్రమాలు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో భవిష్యత్తులో కూడా ఇంకా కొనసాగిస్తామని, మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధిలో ఉండాలని కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ కంపెనీ ప్రతినిధులు, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు శేఖర్, శ్రీపతి, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మనో వికాస్ పాఠశాలలో ఎమ్మెల్యే నవీన్ యాదవ్ జన్మదిన వేడుకలు


**మందమర్రి టౌన్ నవంబర్ 17 క్రైమ్ మిర్రర్:** కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో విజయం సాధించి స్థానిక ప్రజల మధ్య మంచి పేరు తెచ్చుకున్న ఎమ్మెల్యే నవీన్ యాదవ్ జన్మదిన వేడుకలను కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు గుంట శ్రీశైలం ఆధ్వర్యంలో సోమవారం సింగరేణి మనో వికాస్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక సింగరేణి మనో వికాస్ పాఠశాలలో కేక్ కట్ చేసి విద్యార్థులకు మిఠాయి, బ్లాంకెట్ లు, పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేసామని అన్నారు. ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో చేసుకోవాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని తెలిపారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో రాజకీయంలో స్థానికునిగా వెలుగుతున్న ప్రజా ప్రతినిధిగా ఆయనపై ప్రజల్లో విశ్వాసం పెరిగిందని, ఆయన సేవలు జూబ్లీహిల్స్ నియోజక వర్గానికే కాకుండా బీసీ బిడ్డగా రాష్ట్ర వ్యాప్తంగా ఆయన సేవలు అందించాలని ప్రజలు



కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మంద తిరుమల్ రెడ్డి, ఆకారం రమేష్, కత్తి రమేష్, అంకం రాజ్ కుమార్, బండి శంకర్, దాసరి క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.

# మందమర్రి కోల్బెల్ ఏరియా లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షునిగా బొద్దున ఓం ప్రకాష్


**మందమర్రి టౌన్ నవంబర్ 17 క్రైమ్ మిర్రర్:** మంచిర్యాల జిల్లా మందమర్రి కోల్బెల్ట్ ఏరియా లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు ఆదివారం మందమర్రి పట్టణంలో నిర్వహించారు. అధ్యక్షునిగా బొద్దున ఓం ప్రకాష్ ఎన్నుకున్నామని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మందమర్రి ఏరియా లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా తనను ఎన్నుకున్నందుకు లారీ ఓనర్స్ సంక్షేమానికి అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. కమిటీ నియమ నిబంధనలు పాటిస్తూ అసోసియేషన్ అభివృద్ధికి పాటుపడతానని తెలిపారు. ఈ ఎన్నికల్లో వైస్ ప్రెసిడెంట్ గా జుల స్వామి, జనరల్ సెక్రెటరీగా మంచి కట్ల హరిబాబు, జాయింట్ సెక్రటరీగా భామండ్ల అశోక్, ఆర్గనైజ్ సెక్రెటరీ అద్దుచెర్ల రాజేశం, ట్రెజరర్ గా వడ్డేపల్లి ఉమామహేశ్వర్ లు ఎన్నికైనట్లు పేర్కొన్నారు.



ఎన్నికైన ఈ కమిటీ సభ్యులు 17 నవంబర్2025 నుండి 16 నవంబర్ 2026 వరకు పదవుల్లో ఉంటారని ఎలక్షన్ కమిటీ తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన బీజేపీ నాయకుడు డాక్టర్ ప్రేమ్‌రాజ్‌ను పరామర్శించిన బండారు దత్తాత్రేయ

**గండిపేట(క్రైం మిర్రర్):** రోడ్డు ప్రమాదంలో గాయపడిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ ప్రేమ్‌రాజ్‌ను సోమవారం హర్యానా రాష్ట్ర మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ పరామర్శించారు. ఈ నెల 14వ తేదీన డాక్టర్ ప్రేమ్‌రాజ్ ఆయన సతీమణితో కలిసి కారులో శంషాబాద్ నుంచి బయలుదేరి ఆమనగల్లు ప్రాంతంలో వెళ్తున్న సమయంలో రోడ్డు ప్రమాదానికి గురైయ్యారు. ఆయన మెడకు తీవ్రమైన గాయాలతో శంషాబాద్‌లోని ట్రైడెంట్ ఆసుపత్రిలో ఇద్దరు చికిత్స పొందుతున్నారు. మెరుగైన వైద్యం కోసం కిమ్స్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ మేరకు సోమవారం బండారు దత్తాత్రేయ డాక్టర్ ప్రేమ్‌రాజ్‌ను పరామర్శించి డాక్టర్లను ఆయన ఆరోగ్య పరిస్థితిపై అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్, డి.యాదగిరి తదితరులున్నారు.



# విద్యార్థుల బకాయిలు వెంటనే విడుదల చేయాలి

**సేవాలాల్ విద్యార్థి సేన**

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్):** నవంబర్ 17 ఖమ్మం జిల్లా కేంద్రం సేవాలాల్ విద్యార్థి సేన ఎస్ వి ఎస్ జిల్లా అధ్యక్షులు



సాయి కుమార్ అధ్యక్షతన ఎస్ ఆర్ అండ్ బిజీఎన్ఆర్ ( ఎస్ ఆర్ అండ్ బిజీ ఎన్ ఆర్ ) కళాశాలలో సమావేశం నిర్వహించారు . రాష్ట్రంలో ఉన్న విద్యార్థుల ఫీజు రింబర్స్మెంట్ , స్కాలర్షిప్ , బెస్ట్ అవైలబుల్ స్కీమ్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వెల్ఫేర్ హాస్టల్లో గురుకుల హాస్టల్ లు మరియు నిరుద్యోగుల ఉద్యోగ నోటిఫికేషన్ కోసం పోరాటం చేస్తామని అన్నారు . విద్యార్థి సమస్యలపై సమావేశాలు నిరసనలు న్యాయంగా పోరాటం చేయడానికి సిద్ధంగా విద్యార్థుల పక్షాన ఉంటామని పిలుపునిచ్చారు . ఇట్టి సమావేశంలో తెలంగాణ రాష్ట్ర సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు హుస్సేన్ నాయక్ రాష్ట్ర ఇంచార్జ్ డా. మాలోత్ సైదా నాయక్ ఎస్ వి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాజు రాథోడ్ కిషన్ నాయక్ టీవీస్ టిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వీరు నాయక్ ఉద్యోగ సేన రాష్ట్ర అధ్యక్షులు బాబులాల్ లాలూప్రసాద్ నాయక్ సేవాలాల్ విద్యార్థి సేన ఉపాధ్యక్షులు శ్రీను నాయక్ సేవాలాల్ సైనికులు అజ్మీరా బాలకోటి నాయక్ రాము నాయక్ చందు నాయక్ నాగేందర్ నాయక్ , శివ నాయక్ నవీన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా పాంబండ దేవాలయంలో బిల్వార్చన కార్యక్రమం



**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** పాంబండ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో కార్తీకమాసం చివరి సోమవారం పురస్కరించుకొని లక్ష బిల్వార్చన కార్యక్రమాన్ని భక్తుల సమక్షంలో ఘనంగా నిర్వహించడం జరిగిందని ఆలయ కమిటీ చైర్మన్ కోట్ల మైపాల్ రెడ్డి ఈవో బాల నరసయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్ష బిల్వార్చన కార్యక్రమానికి కుల్కచర్ల మండలంలోని వివిధ గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. లక్ష బిల్వార్చన కార్యక్రమానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం చేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు అర్చకులు గ్రామస్తులు రామలింగ పందరి భజన మండలి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## లీగల్ గా కొనుగోలు చేసిన భూమిపై తప్పుడు ఆరోపణలు మానుకోవాలి

- కొందరు నాపై కక్షపూరితంగా బదులం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను
- బదలం చేసేందుకు కుట్ర పన్నితే పరువు నష్టం దావా కింద కోర్టుకు వెళ్తా
- భూ యజమాని చందర్ రావు.



**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** లీగల్ గా చట్టబద్ధంగా కొనుగోలు చేసిన పట్టా భూమిపై కొందరు నాపై కక్షతో ఉద్దేశపూర్వకంగా నన్ను బదులం చేసేందుకు నాలా కబ్జా చేశారని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని పరిగి పట్టణానికి చెందిన భూ యజమాని చంద్రరావు పేర్కొన్నారు. ఇలాగే ఉద్దేశపూర్వకంగా నన్ను ఇబ్బందులకు గురి చేస్తే పరువు నష్టం దావా కింద కోర్టుకు వెళ్తానని వారు హెచ్చరించారు. ఈ సందర్భంగా భూ యజమాని చందర్ రావు, మాట్లాడుతూ... వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలోని సాయిరాం కాలనీలో 1994 సంవత్సరంలో సర్వేనెంబర్ 202, 20, లలో మొత్తం ఒక్క ఎకరా 11 గుంటల భూమిని కొనుగోలు చేసి నా పేరు పై రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగింది. ఈ భూమి విషయంలో నాపై కొందరు కక్షగట్టి గతంలో నన్ను ఇబ్బందులకు గురి చేయడం జరిగింది. ఇట్టి తప్పుడు ఆరోపణలపై 2014లో సివిల్ కోర్టులో కేసు వేయడం జరిగింది. ఈ కేసును పరిశీలించిన కోర్టు ఇంజక్షన్ ఆర్డర్ పంపి ఒక్క ఎకరా 11 గుంటల భూమి న్యాయబద్ధంగా కొనుగోలు చేసినట్టు నాకు అనుకూలంగా జడ్జిమెంట్ ఇవ్వడం జరిగింది. నేను అప్పటినుండి ఇప్పటివరకు కోర్టు ఆదేశాల మేరకు నేను కొనుగోలు చేసిన భూమిలో నేను ఉంటే కావాలని కొందరు వ్యక్తులు మళ్లీ నాపై కుట్ర పూరితంగా నాలా కబ్జా చేశారంటూ తప్పుడు ఆరోపణలు చేయడం సరైన పద్ధతి కాదంటూ ఆయన తెలిపారు. సివిల్ కోర్టు ఇచ్చిన జడ్జిమెంట్ నే తప్పుబడతారా.. నేను ఏదైనా కబ్జా చేసినట్టు ఉంటే న్యాయవ్యవస్థ ముందు నిరూపించండి అంటూ... హెచ్చరించారు నాపై కుట్రపన్ని కక్షపూరితంగా తప్పుడు ఆరోపణలు చేస్తూ.. నా మనోభావాలు దెబ్బతినేలా వ్యవహరిస్తే పరువు నష్టం దావా కింద కోర్టుకు వెళ్తానని హెచ్చరించారు.